బలగం TV
BALAGAM

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శనివారం , 21 డిసెంబర్-2024 | balagamtv100@gmail.com | పేజీలు-4

మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

3లో..

యూజీసీ నెట్ పరీక్షల తేదీలు మార్పు

3లో..

- జనవరి 3నుడి పరీక్షలు
- రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు
- 85 సబ్జెక్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు
- కొత్త షెడ్యూల్ ను వెల్లడించిన యూజీసీ

ఈ కార్ రేస్‌పై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధం

- బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం
- బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్

హైదరాబాద్, డిసెంబర్ 20 : తెలంగాణలో ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో సంచలనం రేకెత్తిస్తోంది. గత 2 రోజులుగా ఈ వ్యవహారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా, తెలంగాణ అసెంబ్లీలో ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంలో చర్చించేందుకు రావాలన్న కేటీఆర్ సవాల్‌పై స్పందించారు. ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ఇంతకాలం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. 'ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు. రూ.600 కోట్లు పెండింగ్ నిధులు రావాల్సి ఉంది. ఇవ్వమని అడిగారు. మీరు ఊ.. అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఎఫ్ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.' అని రేవంత్ వెల్లడించారు. 'హెచ్ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి.?. నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ.600 కోట్లు. మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్ఎండీఏ నిధులు కాజేసినా.. అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు. నేను జాగ్రత్త పడడం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ సాగుతోంది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగుతోంది కాబట్టి ఎక్కువ వివరాలు వెల్లడించలేను. న్యాయపరంగా చిక్కులు లేకుంటే ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. అవసరమైతే బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు.' అని రేవంత్ పేర్కొన్నారు. కాగా, ఈ ఫార్ములా కార్ రేస్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలన కలిగిస్తోంది. దీనికి సంబంధించి కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేయగా.. అసలది కేసే కాదని.. ఇది ఓ చిల్లర కేసని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఫార్ములా వన్ ఈ కార్ రేస్ వ్యవహారంపై సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని.. అయినా ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. 'హైదరాబాద్‌ను ఇన్నోవేషన్, రీసెర్చ్, మ్యానుఫాక్చరింగ్ హబ్ కావాలనే ఉద్దేశంతోనే ఈ కార్ రేస్ నిర్వహించాం. తాము తొలుత ఫార్ములా – 1తో సంప్రదిస్తే వారు రామన్నారు. ఎన్నో తంటాలు పడి ఒప్పించాం. 2023లో ఫిబ్రవరిలో మేము నిర్వహించిన రేస్ చూసి కేంద్ర మంత్రులు, బడా పారిశ్రామిక వేత్తలు సైతం మెచ్చుకున్నారు. రేవంత్ సర్కార్ కుంభకోణం, లంబకోణం అని కేబినెట్‌లో ఏదో సాధించినట్లు లీకులిస్తున్నారు.' అని మండిపడ్డారు.

ధరణి పేరుతో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశం

- ఫోరెన్సిక్ విచారణ చేస్తున్నట్టు సభలో మంత్రి పొంగులేటి వెల్లడి
- లక్షన్నర కోట్ల విలువైన భూముల గోల్ మాల్
- ధరణిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తాం
- బీఆర్ఎస్ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రత్యేక సిట్ నియమించే అవకాశం
- బిఆర్ఎస్ సభ్యుల తీరు దారుణం
- మండిపడ్డ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,డిసెంబర్20 తెలంగాణలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఈ చట్టాన్ని రద్దు చేసి భూ భారతీ తీసుకొచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ధరణి అక్రమాలపై దృష్టి పెట్టింది. ఈ చట్టం పేరుతో చేసిన కబ్జాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఫోరెన్సిక్ విచారణ చేస్తున్నట్టు సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. 'ధరణి'పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 1 లక్షా 50 వేల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారాయని మంత్రి పొంగులేటి ఆరోపించారు. లిటిగేషన్‌లో ఉన్న భూములను పార్టీ–బీ లో పెట్టి ఆ భూములను సక్రమం చేసుకున్నారని దోచిన భూములను బీఆర్ఎస్ నేతలు తమ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. కొన్నిచోట్ల భూములకు యజమానులు ఇక్కడ లేరని .. దేశ విభజన సమయంలో పాకిస్తాన్ వెళ్లిపోయారని, అధికారులు నో అబ్జెక్షన్ అని చెప్పారంటూ ఆ భూములను కూడా కాజేశారని పేర్కొన్నారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తులు మీద మాత్రమే బదలాయింపు అయిందని ఆరోపించారు. ధరణి పేరుతో నిరుపేదల ఆస్తులను కూడా కొల్లగొట్టారన్నారు. అలాగే ధరణి వల్ల సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్క ఇబ్రహీంపట్నం పరిధిలోనే 10 వేల ఎకరాలు అన్యాక్రాంతం చేశారని ప్రభుత్వ వర్గాలంటున్నాయి. అక్కడ ఎకరా రూ.10 కోట్ల విలువ ఉంటుందని న్యాక్రాంతమైన 25 వేల ఎకరాల భూముల మొత్తం విలువ రూ.2.50 లక్షల కోట్లుగా అంచనా వేస్తున్నారు. ధరణి మసుగులో జరిగిన భూ ఆక్రమనలన్నీ బయట పెడతామని, దీని వెనకాల ఎంత పెద్దవారున్నా వదిలే ప్రసక్తేలేదని ఇప్పటికే పలు సందర్భాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. గత పదేళ్లలో చోటు చేసుకున్న భూ ఆక్రమణల మీద సమగ్ర విచారణ చేయడానికి సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీలో దీనిపై ప్రకటన చేయలేదు కానీ రేపో మాపో ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. 'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా ఉందని కేసీఆర్‌కు తెలుసు. ఆయన 80వేల పుస్తకాలు చదివారు. పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి ధరణి పోర్టల్ రూపొందించారని అనుకునేవాళ్లం. ఆ చట్టానికి మూడేళ్లకే వందేళ్లు నిండాయి.

వచ్చే ఐదేళ్లలో ఈవీ రంగం వేగంగా అభివృద్ధి

- 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి..
- ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగుతుంది
- భారత్‌లో ప్రారంభ దశలోనే ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు
- వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు
- కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 : భారత్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఈవీ) రంగం వచ్చే ఐదేళ్లలో వేగంగా అభివృద్ధి చెందుతుందని, 2030 నాటికి రూ.20 లక్షల కోట్ల స్థాయికి చేరే అవకాశం ఉందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ గురువారం (డిసెంబరు 19) వెల్లడించారు. ఉద్యోగాల కల్పన కూడా ఎన్నో రెట్లు పెరుగుతుందని అంచనా వేశారు. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి. మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ %–% డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా %జుఎ%లు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. ఇది మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే చాలా తక్కువ. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్నాయి, మొత్తం వాహన విక్రయాలలో సింగిల్ డిజిట్ మార్కెట్ వాటాతో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ మరియు డిసెంబర్ మధ్య 18 లక్షలకు పైగా %జుఎ%లు రిజిస్టర్ అయ్యాయి, విభాగాల్లో మొత్తం వాహనాల అమ్మకాలలో 10 శాతం కంటే తక్కువ. కానీ 2030 నాటికి పరిస్థితి పూర్తిగా మారుతుందని మంత్రి అన్నారు. ఈవీ పర్యావరణ వ్యవస్థలో సుమారు 5 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేశారు. ప్రస్తుతం రూ.4.50 లక్షల కోట్లుగా ఉన్న మార్కెట్ ఐదు రెట్టు పెరిగి 2023 నాటికి రూ.20 లక్షల కోట్ల మార్కెట్‌కు చేరుకుంటుందని, భవిష్యత్తులో భారత్ గ్లోబల్ ఈవీ హబ్‌గా మారాలనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈవీల ఫైనాన్స్ మార్కెట్ పరిమాణం కూడా రూ.4 లక్షల కోట్లకు చేరొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం '8వ క్యాటలిస్ట్ కాన్ఫరెన్స్ ఆన్ సస్టైయినబిలిటీ ఆఫ్ ఈవీ వెహికల్ ఇండస్ట్రీ– ఈవీఎక్స్‌పో 2024' సమావేశంలో మంత్రి ఈ మేరకు వెల్లడించారు. రవాణా రంగం నుంచే 40 శాతం వాయు కాలుష్యం నమోదవుతోందని, అలాగే శిలాజ ఇంధనాల దిగుమతులు రూ.22 లక్షల కోట్ల స్థాయికి చేరినట్లు తెలిపారు. ఇది అతి పెద్ద ఆర్థిక సవాలుగా ఇది మారిందని వివరించారు. అందువల్లనే కేంద్ర ప్రభుత్వం హరిత ఇంధనంపై అధికంగా దృష్టి సారిస్తోందని, మొత్తం విద్యుత్‌లో 44 శాతం సౌర విద్యుత్ ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. జల విద్యుత్, సౌర విద్యుత్, హరిత విద్యుత్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఉరట

- పది రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు
- హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ
- తదుపరి విచారణను 27కి వాయిదా
- అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పకుండా ఏసీబీ కేసులా?
- హైకోర్టులో కేటీఆర్ తరఫు లాయర్ల వాదనలు
- సుప్రీంకోర్టు తీర్పులను ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు
- ఈ నెల 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు
- కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్లు ఎక్కడా పేర్కొనలేదు.
- అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు
- కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు
- సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు

హైదరాబాద్, డిసెంబర్ 20: తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరఫు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో పై హైకోర్టులో విచారణ జరిగింది. పది రోజుల వరకూ కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 27వ తేదీకి వాయిదా వేసింది. క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదులు హెూరాహెూరీగా వాదనలు వినిపించారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు లాయర్ సుందరం వాదించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో స్పాన్సర్ వెనక్కి జరిగినప్పుడు... ఈవెంట్ నిర్వహించకపోతే హైదరాబాద్ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందనే ఈ నిర్ణయం జరిగిందని కేటీఆర్ తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 18 నాడు ఫిర్యాదు వస్తే 19 నాడు %ఖీ×=% చేశారు... ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా %ఖీ×=% చేశారన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో అక్రమాలు జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తు లేదని వాదించారు. 2023 అక్టోబర్ లో చేసుకున్న అగ్రిమెంట్ పరకారమే %ఖీజూ% కి చెల్లించారని.. అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుందని కేటీఆర్ తరపు లాయర్ ప్రశ్నించారు. పబ్లిక్ సర్వెంట్ నేర పూరిత దుష్ప్రవర్తన చేస్తే పీసీ యాక్ట్ పెట్టాలి.. కానీ ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో క్రిమినల్ మిస్ కాండక్ట్ నేర (పూరిత దుష్ప్రవర్తన) ఎక్కడ జరగలేదు..13(1)%ఘ%, 409 అనే సెక్షన్ లు వర్తించవన్నారు. 2024 లో ఖచ్చితంగా నిర్వహించాలనే ఈ చెల్లింపులు జరిగాయి..కాంగ్రెస్ ప్రభుత్వం %ఖీజూ% కు మిగతా డబ్బులు చెల్లించేందుకు నిరాకరించిందన్నారు. ప్రాథమిక దర్యాప్తు జరపకుండా కేసు రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధమనిఅఫెన్స్ జరిగిందని తెలిసాక మూడునెలల లోపే కేసు రిజిస్టర్ చేయాలన్నారు. 11నెలల తర్వాత కేసు నమోదు చేశారు ..లలిత కుమార్ వర్సెస్ యూపీ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్ ఈ కేసులో వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్ రిసింగ్ నిర్వహించడానికి 2022 అక్టోబర్ 25నే ఒప్పందం జరిగిందని.. సీజన్ 9 లో 110 కోట్ల రూపాయల లాభం వచ్చిందని తెలిపారు. సీసన్ 10 కోసం ఓ సంస్థ తప్పుకుంది...దీంతో ప్రభుత్వం ప్రమోటర్ గా ఒప్పందం కుదుర్చుకుందన్నారు. పాత ఒప్పందానికి కొనసాగింపుగా కొత్త ఒప్పందం జరిగిందని.. ఎన్నికల కోడ్ ఉల్లగించారనడానికి ఎలాంటి అధారాలు లేవన్నారు. ప్రొసీజర్ పాటించలేదు అనడం సరైంది కాదన్నారు. ఈ విషయంలో కేటీఆర్ లబ్ది పొందేలదన్నారు. ప్రాథమిక విచారణ జరిగాకే కేసు నమోదైందని అడ్వకేట్ జనరల్ తెలిపారు. రెండు నెలల క్రితం %హీూఖణ% చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ఫిర్యాదు చేశారని.. విచారణకు గవర్నర్ కూడా అనుమతించారని కోర్టుకు తెలిపారు. దానికి సంబంధించిన పేపర్లు ఉన్నాయా అని అడిగిన న్యాయమూర్తి.. ఏజీ ఆ పత్రాలు అందించారు. %ఖీఱతీ% ద్వారానే దర్యాప్తు జరుగుతుందని...ప్రతి విషయం %టఱతీ% లో ఉండదు.దర్యాప్తులో అనేక విషయాలు బహిర్గత మవుతాయన్నారు. దర్యాప్తులో ఈ కేసులో భాగస్వామ్య లైన వాళ్ళ పేర్లు బయటకు వస్తాయని.. విదేశీ కంపెనీకి ప్రజధనం బదిలీ అయ్యింది ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది అత్యవసర పిటిషన్ విచారణ కాదన్నారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గంధ్ర మోహన్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. ఈ కేసుకు అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు వర్తించవని అన్నారు. 'ఈ కేసుకు ముఖ్యంగా 13(1)(%ఘ%), 409 సెక్షన్లు వర్తించవు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని అనేందుకు ఆధారాలు లేవు. ప్రొసీజర్ పాటించలేదనడం సరికాదు. 14 నెలల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రాథమిక విచారణ లేకుండా కేసు పెట్టారు. ఈ కేసులో ఎన్నో తప్పులు కనిపిస్తున్నాయి. కార్ రేస్ నిర్వహణకు 2022 అక్టోబర్ 25న ఒప్పందం జరిగింది. సీజన్ 10 నిర్వహణకు స్పాన్సర్ వెనక్కు తగ్గారు. రేస్ నిర్వహణలో ఇబ్బందుల నివారణకే ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఇబ్బందులు రాకూడదనే హెచ్ఎండీఏ చెల్లింపులు చేసింది.' అని పేర్కొన్నారు. 'సీజన్ 9 వల్ల దాదాపు రూ.700 కోట్లు లాభం వచ్చింది. ఆర్థికశాఖ అనుమతి లేదని ఏసీబీ అధికారులు పేర్కొంటున్నారు. కార్ రేసింగ్ ఒప్పందాన్ని కొత్త ప్రభుత్వం ఉల్లంఘించింది. కొత్త ప్రభుత్వం డబ్బు చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దైంది. ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యానికి కారణాలు చెప్పలేదు. సుప్రీం తీర్పుల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదులో ఆలస్యం తగదు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు ప్రాథమిక విచారణ అవసరమని సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయి. వాటిని ఏసీబీ అధికారులు పట్టించుకోలేదు. ప్రజా ప్రతినిధిపై కేసుకు ముందు ప్రాథమిక విచారణ చేయాలి. ఈ నెల 18న ఫిర్యాదు అందగానే.. 19న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేటీఆర్ స్పెక్యులేషన్ చేసినట్లు ఎక్కడా పేర్కొనలేదు. అవినీతి ఎక్కడ జరిగిందో చెప్పలేదు. కానీ, అవినీతి నిరోధక చట్టం కింద కేసు పెట్టారు.' అని కేటీఆర్ తరపు లాయర్ సుందరం వాదించారు. అటు, ఈ వ్యవహారంపై ప్రభుత్వం తరపున ఏజీ వాదనలు వినిపించారు. ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమేనని.. అందులో పేర్కొన్న అంశాలే అంతిమం కాదని అన్నారు. 'ఏసీబీ అధికారులు దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తారు. 2 నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించారు. దీనిపై గవర్నర్ నిర్ణయానికి పంపారు. ఆయన ఆమోదించాకే కేసు నమోదు చేశారు. ఫార్ములా సంస్థకు విదేశీ కరెన్సీలో డబ్బు చెల్లించారు. దీంతో హెచ్ఎండీఏపై అధిక భారం పడింది. విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్బీఐ అనుమతి తీసుకోలేదు. ఆర్థిక శాఖ అనుమతి కూడా తీసుకోలేదు.' అని ఏజీ పేర్కొన్నారు. ఈ క్రమంలో గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో ఏజీ అందజేశారు. కాగా, చెల్లింపుల్లో కేటీఆర్ పాత్ర ఏంటని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్ నమోదు దర్యాప్తు కోసమేనని.. కేటీఆర్ పాత్ర ఏంటో దర్యాప్తులో తేలుతుందని ఏజీ తెలిపారు. ఈ వ్యవహారంలో రూ.56 కోట్లకు పైగా చెల్లింపుల్లో నిబంధన ఉల్లంఘన జరిగిందని ఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు.

విత్తన శుద్ధి పై అవగహన

బలగం టీవీ ,తంగళ్లపల్లి

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల యొక్క దత్తత గ్రామమైన రాళ్లపేటలో శుక్రవారం వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు రైతులకు కూనారం సన్నాలు అనే వరి రకం విత్తనాలను పంపిణీ చేశారు. వరిలో విత్తన శుద్ధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. జె. రాజేందర్ రైతులకు విత్తన శుద్ధి ప్రాముఖ్యత వివరిస్తూ రైతులకు స్వయంగా విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో నేర్పించారు. కిలో విత్తనానికి మూడు గ్రాముల కార్బెం డజిమ్ 50 శాతం మందును కలిపి 24 గంటల తరువాత నారుమడిలో చల్లుకోవాలని దంప నారుమళ్ళకయితే లీటరు నీటికి ఒక గ్రాము కార్బండెజిమ్ 50 శాతం మందును కలిపి ఆ ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి 24 గంటలు మండెకట్టి మొలకెత్తిన విత్తనాన్ని దంప నారుమడిలో చల్లుకోవాలని సూచించారు.కిలో విత్తనాలు నానబెట్టడానికి లీటరు మందు నీరు సరిపోతుందని కార్బండెజిమ్ 25 శాతం మరియు మాంకోజెబ్ 50 శాతం మిశ్రమ శిలీంధ్రనాశనిని వాడితే 2 గ్రాముల కిలో విత్తనానికి లీటరు నీటికి చొప్పున వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు మరియు దత్తత గ్రామ కమిటీ సభ్యులు డా. సతీష్, డా. సంపత్ మరియు రాళ్ళపేట మాజీ సర్పంచ్ పరుశ రాములు, దారం శ్రీనివాసరెడ్డి, సోమ వెంకటేష్,సోమ రాజశేఖర్, రాచర్ల శ్రీకాంత్, సోమ ఎల్లయ్య, సోమ పరశురాములు, సోమ మల్లయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి లేక...నేతన్న ఆత్మహత్య..

బలగం టీవీ , సిరిసిల్ల :

సాంచల్ నడవక.. చేసేందుకు పని లేక..ఉపాధి కానరాక, చేసిన అప్పు లు తీర్చే మార్గం లేక ఓ నేత కార్మికుడు ఉరివేసుకొని ఆత్మహత్య కొన సంఘటన సిరిసిల్లలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం సిరిసిల్ల పట్టణం గాంధీనగర్ కు చెందిన దూస గణేష్(50) నేత కార్మికుడిగా పని చేస్తున్నాడు.గత కొంతకాలంగా వస్త్ర పరిశ్రమలో సంక్షోభం కారణంగా, సంచాలు నడవలేక, ఉపాధి లేకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.పని లేక, ఉపాది లేక నాకు ఉన్నా అప్పుల వలన నేను ఆత్మహత చేసుకుంటున్నానని,అర్బన్ బ్యాంక్,ఎకో ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్‌లో ఐదు లక్షల వరకు అప్పులు ఉన్నాయని,బజాజ్ ఫైనాన్స్ వారు చాలా ఇబ్బంది పెడుతున్నారని, అందుకేచనిపోతున్నానని, కుటుంబ సభ్యులు క్షమించాలని సూసైడ్ నోటు రాశారు.మృతునికిభార్య సువర్ణ,కూతుర్లు సుమశ్రీ, పూజిత ఉన్నారు.

చందుర్తి-మోత్కరావుపేట రోడ్డుకు స్టేజ్ వన్ అనుమతి..

ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం..

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హర్షం

బలగం టీవీ , సిరిసిల్ల : చందుర్తి, మేడిపల్లి ఉమ్మడి మండలాల ప్రజల చిరకాల కోరిక చందుర్తి- మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. రోడ్డు నిర్మాణానికి స్టేజ్ వన్ అనుమతులు జారీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్ & క్లైమేట్ అనుమతులు జారీ చేశారు.

తగ్గనున్న దూర భారం..చందుర్తి- మోత్కరావుపేట గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం పూర్తయితే మేడిపల్లి మండల నుంచి వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు దూర భారం తగ్గడంతో పాటుసమయం కలిసి రానుంది. హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లే వారికి ఎంతో మేలు చేకూరునుంది.

ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హర్షం..ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గతంలో చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ పలు మార్లు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అటవీశాఖ అనుమతులు మంజూరి కోసం మంత్రులు, అధికారులను కోరారు. రోడ్డు నిర్మాణానికి స్టేజ్ వన్ అనుమతులు రావడంపై ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండ సురేఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...

ఔరంగజేబు వారసుడు రిక్షాలు నడుపుతున్నాడు

- దేవాలయాలను కూల్చివేసి, పాడు చేయడంతోనే ఈ దుస్థితి
- ఆదిత్యనాథ్ సంచలన వ్యాఖ్యలు

అయోధ్య, డిసెంబర్ 20 : సనాతన ధర్మం ప్రాముఖ్యత గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ సనాతన ధర్మం సురక్షితంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉన్నారని అన్నారు. ఆపద సమయంలో ప్రతి వర్గానికి.. మతానికి ఆశ్రయం కల్పించిన ఏకైక మతం సనాతన ధర్మం అని చెప్పారు. అయితే ఇలా హిందువులకు ఎప్పుడైనా ఆశ్రయం ఇవ్వడం జరిగిందా అనడమే కాదు.. ఇప్పుడు బంగ్లాదేశ్‌లో, అంతకు ముందు పాకిస్థాన్‌లో, ఆఫ్ఘనిస్తాన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. అయోధ్యలో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. 'దేశంలోని సనాతన ధర్మానికి గర్వకారణమైన స్థలాలను ధ్వంసం చేసిన వ్యక్తులు ఎవరు? ఎందుకు అలా చేశారని తాను అడగాలనుకుంటున్నానని అన్నారు. అంతెందుకు ఇలాంటి ధ్వంసం వెనుక వారి ఉద్దేశం ఏమిటంటే.. ఇలాంటి అనాగరిక చర్యల ద్వారా మొత్తం భూమిని నరకం చేయాలనే కుట్రలో ఒక భాగం అని చెప్పారు.

మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవు

- మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై,వాహన యజమానులపై కేసులు.
- తల్లిదండ్రులు మైనర్ డ్రైవింగ్ విషయంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి.

ఎస్పీ అఖిల్ మహాజన్

బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల : మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని,తల్లిదండ్రులపై,వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్లో గతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన సుమారు 300 వాహనాలు సీజ్ చేసి, వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎస్పీ అఖిల్ మహాజన్ మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని,దానితో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేయడం వలన ఒక వ్యక్తి మరణించాడని, ఆ మైనర్ తల్లిదండ్రులపైన కేసు నమోదు చేయడం జరిగిందనిఅన్నారు .మైనర్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణంమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేల చట్టాలు ఉన్నాయన్నారు.తల్లిదండ్రులకు,వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని 18 సంవత్సరాలు నిండాని పిల్లలు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు.మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

టీబి అవగాహన శిబిరం

బలగం టీవీ , తంగళ్లపల్లి

జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం టెక్స్ టైల్ పార్క్ లో నిక్షయ్ శిబిర్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తంగళ్ళపల్లి వైద్యాధికారిణి డాక్టర్ స్నేహ మాట్లాడుతూ టీబీ అనే వ్యాధి గాలి తుంపర్ల ద్వారా ఊపిరితిత్తులకు మరియు శరీరంలోని ఇతర భాగాలకు కూడా టీబీ వ్యాధి సోకే ప్రమాదం ఉందని టీబీ వ్యాధిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీనిపై గ్రామంలోని ప్రజలందరికీ అవగాహన ఉండాలన్నారు. టీబీ వ్యాధి వచ్చి తగ్గిన వారి, టీబీ మందులు వాడుతున్న వారి కుటుంబ సభ్యుల కు, షుగర్ వ్యాధిగ్రస్తులకు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు, టీబీ వ్యాధి పరీక్షలు(తెమ్మడ) ఎక్స్రే పరీక్షలు చేయవలసిన అవసరం ఉందని, టిబి పై అపోహలు తొలగించాలని తెలియజేస్తూ టీబి అవగాహన శిబిరాలు గ్రామాలలో ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో టీబీ వ్యాధి గుర్తించబడి, చికిత్స చేసుకొని టీబీ రహిత గ్రామాలుగా నిలవాలన్నారు . టిబి స్క్రీన్ లో భాగంగా 122 , ఎక్సరే లు 35 మందికి, సి బి నాట్ టెస్టులు 8 మందికి ఈ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిపిఎం కోఆర్డినేటర్ బిగిందర్, ఎస్ టి ఎస్ జేత్య ,హెచ్ వి ప్రమీల, సూపర్ వైజర్ సతీష్, ఏఎన్ఎం జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్ వద్ద భారీగా మోహరించిన పోలీసులు

హైదరాబాద్, డిసెంబర్ 20 : తెలంగాణ భవన్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఫార్ములా ఈ-కార్ రేసులో ఏసీబీ కేసు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు భద్రత ఏర్పాటు చేశారు. కాగా, కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియోగంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. ఈ కేసుపై ఇప్పటికే పథకం ప్రకారం గవర్నర్ అనుమతి సైతం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. ఐఏఎస్ దానకిశోర్‌తో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేసేందుకు కుట్రలు పన్నిందని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. గవర్నర్ నుంచి అనుమతి లభించిన వెంటనే ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని మంగళవారం సీఎస్ శాంతికుమారి ఏసీబీకి లేఖ రాశారు. దీంతో బుధవారం సాయంత్రం ఎంఏయూడీ సెక్రటరీ దాన కిశోర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కేటీఆర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీఖాన్ తెలిపారు. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1) (ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు. ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ సహా ఇతర అధికారులను విచారించేందుకు ఏసీబీ డీజీ విజయ్‌కుమార్ బంజారాహిల్స్‌లోని కేంద్ర కార్యాలయంలో ప్రత్యేకంగా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా బృందాన్ని విచారణ కోసం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. ఈ టీమ్‌లో పది మంది సిబ్బంది ఉన్నట్టు సమాచారం. విచారణ వివరాలు ఎప్పటికప్పుడు ఏసీబీ ఉన్నతాధికారికి, వారి నుంచి ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిసింది. ఈ క్రమంలో కేటీఆర్‌కు త్వరలోనే విచారణ నోటీసులను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నారు. ఇప్పటికే కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి రాష్ట్ర ప్రజలకు ఈ-కార్ రేస్ గురించి వాస్తవాలు వెల్లడించడంతో ఆయనను అక్రమంగానైనా అరెస్టు చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే పలు అక్రమ అరెస్టులతో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడంతో కేటీఆర్ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముగిసిన వెంటనే నోటీసులు అందజేస్తారని సమాచారం.

హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్

హైదరాబాద్, డిసెంబర్ 20 : తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరఫు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ పిటిషన్‌పై హైకోర్టు నేడు విచారించనుంది. కాగా, లంచ్ మోషన్‌ను సింగిల్ బెంచ్ తిరస్కరించడంతో.. సీజే బెంచ్ ముందు పిటిషన్‌ను దాఖలు చేశారు. కాంగ్రెస్ సర్కార్ కుటిల ప్రయత్నంతో ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్లు దుర్వినియోగం చేశారనే అభియో గంతో కేటీఆర్‌పై ఎంఏయూడీ సెక్రటరీ దానకిశోర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి ఫిర్యాదు చేశారు. దీంతో కేటీఆర్‌పై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదుచేసింది. ఎన్నికల నియమావళిని ధిక్కరిస్తూ, ప్రభుత్వ అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా రూ.54,88,87,043 కోట్లను యూకేకు చెందిన 'ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్' (ఎఫ్ఈఓ) కంపెనీకి హిమాయత్‌నగర్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి బదిలీ చేయించారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ మేరకు ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఐసీపీ (బీఎన్ఎస్) 13(1)(ఏ), 13(2), సీపీయాక్ట్ 409, 120 (బీ) సెక్షన్స్ కింద అభియోగాలు మోపారు.

ఈ మేరకు నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు వివరణ ఇచ్చారు. రూ.10 కోట్లకు మించి బదిలీ జరిగితే ప్రభుత్వం, ఆర్థికశాఖ అనుమతి అవసరమని, సీజన్ 10 ఫార్ములా ఈ రేసింగ్‌కు స్పాన్సర్స్ లేక పోవడంతో హెచ్ఎండీఏ నిధులు మళ్లించారని, దీంతో విదేశీ కంపెనీకి చెల్లింపులతో హెచ్ఎండీఏకు అదనపు పన్ను భారమైందని దానకిశోర్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

పరామర్శ

బలగం టీవీ , తంగళ్లపల్లి తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన కూర శంకర్ రెడ్డి ఇటీవల గుండె పోటుతో మరణించడంతో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కనిమెని చక్రధర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు . కాంగ్రెస్ నాయకులు సత్తు శ్రీనివాస్ రెడ్డి,అంజన్ రావు ఉన్నారు.

మద్దికుంట గ్రామంలో ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

9470 నగదు ఐదు సెల్ సెల్ ఫోన్లు మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

బలగం టీవీ , ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామ శివారులోని ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండడంతో పట్టుకున్నామని ఎస్సై గణేష్ తెలిపారు. వారి కథనం ప్రకారం శుక్రవారం సాయంత్రం నమ్మదగిన సమాచారం మేరకు మద్దికుంట గ్రామ శివారులోని ఆరుగురు వ్యక్తులు చెట్టు కింద పేకాట ఆడుతూ పట్టుపడ్డారు. వారి వద్ద 9470 నగదు ఐదు సెల్ ఫోన్లు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పై వ్యక్తులపై కేసు నమోదు చేశామని తెలిపారు.

కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ కుట్ర

- కావాలనే బీఆర్ఎస్‌పై బురదజల్లే యత్నం : హరీశ్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 20 : కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము తప్పు చేశామంటున్నారని, సభలో చర్చించి అదేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము చేసింది ఎందుకు తప్పుకాదో ఈ సభ ద్వారా మేం కూడా ప్రజలకు చెబుతాం. మీరు పెట్టింది అక్రమ కేసు కాకుంటే ఈ సభలో చర్చించాలన్నారు. తాము తప్పు చేయలేదని.. రాష్ట్రం కోసం చేశామని కేటీఆర్ చెప్పారన్నారు. అక్రమ కేసు పెట్టినప్పుడు కేటీఆర్‌కు చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు, లగచర్ల రైతుల తరఫున పోరాటం చేస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. ఈ క్రమంలో సభ సజావుగా నడిచేందుకు సహకరించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. అయితే ఫార్ములా-ఈ రేస్ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. అది ఒక సభ్యుడికి సంబంధించ అంశమని, ముందు బిల్లులపై చర్చిద్దామని స్పీకర్ అన్నారు. అందుకు ఒప్పుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫార్ములా-ఈ కార్ రేస్‌పై చర్చకు పట్టుపట్టారు. భూ భారతి బిల్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చను ప్రారంభించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో సభను స్పీకర్ వాయిదా వేశారు.

అసెంబ్లీలో గందరగోళ వాతావరణం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై వాటర్ బాటిళ్లు విసిరారని ఆరోపణ

హైదరాబాద్, డిసెంబర్ 20 : అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అధికార పార్టీ ఎమ్మెల్యే శంకర్ వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. విపక్ష సభ్యులకు చెప్పు చూపించాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఫార్ములా ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. సమావేశాలు జరుగుతున్నప్పుడు కేటీఆర్‌పై కేసు పెట్టారని, అక్రమ కేసు పెట్టినప్పుడు ఆయనకు చెప్పుకునే అవకాశం ఇవ్వాలని హరీశ్ రావు స్పీకర్‌ను కోరారు. దీనికి స్పీకర్ ప్రసాద్ కుమార్ నిరాకరించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ భారతి బిల్లుపై చర్చను ప్రారంభించారు. అయితే ఫార్ములా రేస్‌పై చర్చించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్పీకర్ పోడియం వద్ద నిరసనకు దిగారు. దీంతో మంత్రి వెనుక సీట్లో కూర్చున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ ఆగ్రహంతో ఊగిపోయారు. తన చైర్‌లోనుంచి లేచి ప్రతిపక్ష ఎమ్మెల్యేలపైకి వాటర్ బాటిల్, పేపర్లు విసిరారు. కాగా, విపక్ష సభ్యులకు శంకరయ్య చెప్పు చూపించారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలనిడిమాండ్‌చేశారు.అసెంబ్లీపూర్తి వీడియోను బయటపెట్టాలన్నారు.

యూజీసీ నెట్ పరీక్షల తేదీలు మార్పు

జనవరి 3నుడి పరీక్షలు

రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు

85 సబ్జెక్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు

కొత్త షెడ్యూల్ ను వెల్లడించిన యూజీసీ

న్యూఢిల్లీ,డిసెంబర్ 20 : జూనియర్ రిసెర్చి ఫెలోషిప్ అవార్డు, పీహెచ్‌డీ ప్రవేశాలకు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీ పడేందుకు అర్హత సాధించే యూజీసీ నెట్ పరీక్షకు దేశ వ్యాప్తంగా యమ డిమాండ్ ఇంటుంది. అందుకే ప్రతీయేట ఈ పరీక్షను రెండు సార్లు యూజీసీ నిర్వహిస్తుంది. ఈ ఏడాది డిసెంబర్ సెషన్ కు సంబంధించి పరీక్షల తేదీలను ఇప్పటికే యూజీసీ ప్రకటించింది. అయితే ఈ తేదీల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి.. ఈ మేరకు మారిన పరీక్ష తేదీలతోపాటు పరీక్షల షెడ్యూల్‌ను యూజీసీ ప్రకటించింది. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు, జూనియర్ రిసెర్చి ఫెలోషిప్ అవార్డు, పీహెచ్‌డీ ప్రవేశాలకు ఈ పరీక్షలో అర్హత సాధించడం తప్పనిసరి. అందుకే యేటా రెండు సార్లు యూజీసీ నెట్ పరీక్షలు నిర్వహిస్తుంది. తాజా షెడ్యూల్ ప్రకారం జనవరి 3, 6, 7, 8, 9, 10, 15, 16 తేదీల్లో రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నట్లు యూజీసీ వెల్లడించింది. మొత్తం 85 సబ్జెక్టుల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించనుంది. కాగా యూజీసీ నెట్ డిసెంబర్ 2024 ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు కొనసాగిన విషయం తెలిసిందే. త్వరలోనే అడ్మిట్ కార్డులను యూజీసీ విడుదల చేయనుంది. కాగా యూజీసీ- నెట్ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతుంది. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్లకు ఉంటుంది. రెండు పేపర్లలో ఆబ్జెక్టివ్ టైప్, మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు మాత్రమే ఉంటాయి. పేపర్ 1లో 50 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు కేటాయిస్తారు. మొత్తం 100 మార్కులకు ఈ పరీక్ష ఉంటుంది. పేపర్ 2లో 100 ప్రశ్నలు 200 మార్కులకు ఉంటుంది. పరీక్ష 3 గంటల వ్యవధిలో ఉంటుంది. పేపర్-1లో రీజనింగ్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రహెన్షన్, డైరెక్షంట్ థింకింగ్, జనరల్ అవేర్‌ననెస్ వంటి అంశాలపై ప్రశ్నలు వస్తాయి. ఇక పేపర్ 2లో అభ్యర్థి ఎంచుకున్న సబ్జెక్ట్ ఆధారంగా ప్రశ్నలు వస్తాయి. లాంగ్వేజెస్ సబ్జెక్టులు మినహా మిగతా అన్ని సబ్జెక్టుల ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మీడియంలలో మాత్రమే ఉంటుంది.

మహిళల సంక్షేమం కోసమే చట్టాలు

- భర్తలను బెదిరించడానికి కాదు
- కుటుంబానికి బలమైన పునాదిగా వివాహ వ్యవస్థ
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 : వివాహ వ్యవస్థను హిందువులు పవిత్రమైనదిగా, కుటుంబానికి బలమైన పునాదిగా భావిస్తారని సుప్రీంకోర్టు పేర్కొంది. అది వ్యాపార సాధనం కాదని తెలిపింది. మహిళల సంక్షేమం కోసమే ప్రభుత్వాలు కఠినమైన చట్ట నిబంధనలను రూపొందించాయని వ్యాఖ్యానించింది. అంతే కానీ భర్తలను వేధించి, బెదిరించి, శిక్షించి, ఆస్తిని దండుకోవడానికి కాదనిజస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం గురువారం స్పష్టం చేసింది. భార్యను క్రూరంగా హింసించారని, వేధింపులకు గురిచేశారని, అత్యాచారం చేశారనే ఆరోపణలన్నిం టినీ ప్యాకేజీగా కూర్చి నేర శిక్షాస్మృతిలోని సెక్షన్ల ప్రకారం భర్త, అతడి కుటుంబ సభ్యులపై కేసులు పెడుతున్నారని ధర్మానం పేర్కొంది. తీవ్ర మనస్పర్థలతో విడివిడిగా నివసిస్తున్న దంపతుల వైవాహిక బంధాన్ని రద్దు చేస్తూ ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో భార్యకు శాశ్వత భరణం కింద రూ.12 కోట్లను నెలలోగా చెల్లించాలని భర్తను ఆదేశించింది. అతడిపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేసింది. భార్య తరఫున గట్టిగా బేరసారాలు చేసేందుకు భర్త, అతని కుటుంబ సభ్యులపై తీవ్రమైన నేరారోపణలు చేయటం కూడా పరిపాటిగా మారిందని ధర్మాసనం ఆక్షేపించింది.ఈ డిమాండ్లలోఅత్యధికంగా ఆర్థికపరమైనవే ఉంటున్నాయని ధర్మాసనం తెలిపింది.గృహ హింస ఫిర్యాదులతో రంగంలోకి దిగే పోలీసులు కూడా భర్త తరఫు బంధువుల్లో వృద్ధులను, అనారోగ్యంతో ఉన్న వారిని కూడా అరెస్టు చేసి బెయిల్ రాకుండా చేస్తున్నారని, ఈ ఘటనలన్నీ గొలుసుకట్టు మాదిరిగా ఉంటాయని పేర్కొంది. తన భర్తకు రూ.5 వేల కోట్ల ఆస్తులున్నాయని, అతడి తొలి భార్యకు రూ.500 కోట్లను భరణంగా ఇచ్చారు.కనుక తనకూ అదే స్థాయిలో చెల్లించాలన్న పిటిషనర్ వాదనలను ధర్మాసనం తోసిపుచ్చింది. కుటుంబ కోర్టు నిర్ణయించిన రూ.12 కోట్ల భరణాన్ని ఖరారు చేసింది. విడాకులు తీసుకున్న తర్వాత మాజీ భర్తకు వ్యాపారంలో నష్టాలు వచ్చి దివాలా తీస్తే మాజీ భార్య వచ్చి ఆ కష్టాల్లో ఏమైనా భాగం పంచుకుంటుందా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

ఫార్ములా ఈ- రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమే

- అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నాయి
- తనకు తానే సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదం
- కేటీఆర్ పై టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్20 : ఫార్ములా ఈ-రేస్ కేసులో తాను కడిగిన ముత్యమంటూ కేటీఆర్ తనకు తానే సర్టిఫికెట్ ఇచ్చుకోవడంపై రియాక్ట్ అయ్యారు టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్. ఫార్ములా ఈ-రేసులో అక్రమాలు జరిగిన మాట వాస్తవమేనన్నారు. అక్రమాలు జరిగినట్టు పలు ఆధారాలున్నాయన్నారు. తనకు తానే కేటీఆర్ సర్టిఫికేట్ ఇచ్చుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిన ఆధారాలపై గవర్నర్ న్యాయసలహా తీసుకొని కేసుకు అనుమతించాక అక్రమ కేసు ఎలా అవుతుందని సూటిగా ప్రశ్నించారు. చట్టపరంగా కేసు నమోదు అయినందున కోర్టులో తేల్చుకోవాలని సూచన చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఈ-రేస్‌లో హెచ్ఎండీఏ భాగస్వామ్యం కాకపోయినా విదేశీ సంస్థకు ఆనాడు 55 కోట్ల నిధులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. అంతేకాదు మూడేళ్ల పాటు రేసింగ్ జరిగేలా 600 కోట్లతో ఒప్పందం జరగలేదా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. ఫార్ములా ఈ రేస్ వల్ల హైదరాబాద్ ప్రతిష్ట ఏ మాత్రం పెరగలేదన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ జాములు చేసి ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహించారని మండిపడ్డారు. ఆధారాలు కనిపిస్తున్నా అక్రమాలకు పాల్పడలేదని కేటీఆర్ బుకాయించడాన్ని తప్పుబట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా నిబంధనలకు విరుద్ధంగా విదేశీ కంపెనీలకు నిధులు మంజూరు ఎలా చేస్తారని అన్నారు. హద్దుల్లేని కేటీఆర్ అక్రమాలతో అధికారులు బలిపశువులుగా మారారని చెప్పుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా హుస్సేన్‌సాగర్ చుట్టూ ఫార్ములా ఈ రేసు కోసం 2.8 కి.మీల ప్రత్యేక ట్రాక్‌ను ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. నిబంధనలను అతిక్రమించి ప్రజలను ఇబ్బంది పెట్టడం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచడమా? బీఆర్ఎస్ నేతల దోపిడీతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీశారని, ఏం చేసినా వారి స్వలాభం కోసమేనన్నారు. ప్రజలు ఛీకొట్టి గద్దె దింపినా అధికారంలో ఉన్నామనే భ్రమలతో కేటీఆర్ బెదిరింపు వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. కేసులో అధికారులకు సహకరించాల్సిన కేటీఆర్, అహంకారంతో విర్రవీగుతూ ఉద్యమకారులంటూ కేసుకు సంబంధం లేని మాటలు చెప్పడంపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్యే మహేష్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు .

ఫార్ములా-ఈరేస్ కేసులో అణాపైసా అవినీతి జరగలేదు

న్యాయపరంగానే అన్నీ ఎదుర్కొంటాం : కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 20 :ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి ఆ మేరకు స్వతంత్రత ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవడదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు.ఓఆర్ఆర్ లీజు అంశంలో సిట్ ఏర్పాటుపై కూడా కేటీఆర్ స్పందించారు. టీఓటీ పద్ధతి దేశంలో ఇప్పటికే అమలులో ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజు డబ్బును రైతు రుణమాఫీకి ఉపయోగించామని చెప్పారు. ఆర్థిక వనరుల సమీకరణపై అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ అనేక సూచనలు ఇచ్చింది. ఓఆర్ఆర్ నుంచి డబ్బులు సేకరించవచ్చని సూచించింది. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జాతీయ రహదారులు నుంచి డబ్బులు సేకరిస్తున్న టీఓటీ తరహాలోనే ఓఆర్ఆర్ లీజు నుంచి డబ్బులను సేకరించాం. ప్రైవేట్ కంపెనీకి లబ్ధి చేకూర్చినట్టు ఆరోపిస్తున్న రేవంత్ ఆ కంపెనీతో లీజుని ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో ఓఆర్ఆర్ లీజుపై రూ.లక్ష కోట్ల అవినీతి అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన అడ్డగోలు మాటలపై హెచ్ఎండీఏ పరువు నష్టం కేసు వేసింది. ఇప్పటికీ ఆ కేసు అలాగే ఉంది. ముఖ్యమంత్రి ఓఆర్ఆర్‌పై అనేకసార్లు కుంభకోణం అని మాట్లాడారు. మరి ఆ లీజును ఎందుకు రద్దు చేయడం లేదన్నారు. రేవంత్ రెడ్డి మున్సిపల్, హోంశాఖ మంత్రిగా ఉన్నారు. ఇలాంటి సందర్భంలో సిట్ ద్వారా తన పరిధిలో ఉన్న అధికారులతో వాస్తవాలు ఎలా బయటకు వస్తాయి. తన సొంత శాఖ అధికారులతో దర్యాప్తు చేస్తే నిజాలు ఎలా బయటకు వస్తాయో రేవంత్ చెప్పాలి. అందుకే ఓఆర్ఆర్ లీజును వెంటనే రద్దుచేసి.. సిట్టింగ్ జడ్జితో కానీ రిటైర్డ్ జడ్జితో కానీ నిష్పాక్షిక విచారణ జరిపించాలి. ఒకవేళ కుంభకోణం జరిగి ఉంటే ఆయాచితంగా లబ్ధి జరిగిన కంపెనీని కాంట్రాక్టు ఎందుకు రద్దు చేయడం లేదు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించకుంటే ఇది మరొక రాజకీయ కక్ష సాధింపు కేసు అని ప్రజలు అనుకుంటారు. న్యాయమూర్తి ఏర్పాటు చేసే బృందం జాతీయ రహదారుల సంస్థ విధానాలను అధ్యయనం చేయాలని కూడా సూచిస్తాం. మాపై ఆరోపణలు చేసి కక్ష సాధింపుల కోసం మాత్రమే పరిమితం కాకుండా వాస్తవాలు తెలిసేలా మాట్లాడాలి. కోకాపేట భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం అంటున్నారు. స్కామ్ అయితే ఆ భూముల అమ్మకాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి' అన్నారు. ఎమ్మెల్యేలకు శిక్షణ ఇచ్చి స్పీకర్, ప్రతిపక్ష సభ్యులపైకి వాటర్ బాటిళ్లు, పేపర్లు విసరడం ఎలా అని శిక్షణ ఇచ్చారా అని కేటీఆర్ ప్రశ్నించారు. దళితుడు అంటూ పదే పదే చెప్పడం స్పీకర్ గౌరవాన్ని తగ్గించేలా చేయడమేనన్నారు.

మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం

- ప్రస్తుతం 3 కోచ్‌లతో నడుస్తోన్న హైదరాబాద్ మెట్రో రైల్
- 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్న ప్రభుత్వం
- అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన
- ఎల్ అండ్ టీతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 20 : హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా.. గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు.. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మ్గొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం, జేబీఎస్-ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది. హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌లతో నడుస్తోంది. కావున రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలన్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెట్రోను 3 కోచ్‌లతో నడిపేందుకు డిజైన్ చేసినట్లు తెలిపిన మంత్రి.. దాన్ని 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు. త్వరలోనే ఆరు కోచ్‌లుగా అప్‌గ్రేడ్ చేసేందుకు మెట్రో అధికారులు, ఎల్ అండ్ టీ యాజమన్యంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. కోచ్‌ల పెరిగితే, హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని, కూర్చొని ప్రయాణించే వీలు కలుగుతుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఇక మెట్రో సెకండ్ ఫేజ్‌కు కూడా రేవంత్ సర్కార్ సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే! రెండో దశలో చేపట్టబోయే పనులపై డీపీఆర్ రెడీ అయింది. శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించేందుకు ప్రతిపాదించిన మెట్రో మార్గం.. పలు ప్రత్యేకతల సమాహారంగా ఉండబోతోంది. ఎయిర్‌పోర్ట్ కారిడార్‌లో అండర్ గ్రౌండ్ మార్గం నిర్మించేలా ప్రణాళిక రెడీ చేశారు. నాగోల్-ఎయిర్‌పోర్ట్, రాయదుర్గ్-కోకాపేట్, ఎంజీబీఎస్-చంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్‌బీనగర్-హయత్‌నగర్, మియాపూర్ %-% పటాన్‌చెరు వరకు అవకాశం ఉన్న చోట డబుల్ డెక్కర్ నిర్మిస్తారు. రెండో దశలో ప్రతి కిలో మీటరుకు రూ.318 కోట్లు ఖర్చు అవుతుంది.

శబరిమల మండల పూజకు ఏర్పాట్లు పూర్తి

- డిసెంబరు 26న సన్నిధానంలో ప్రత్యేక పూజ
- భారీగా భక్తులు వచ్చే అవకాశం!

శబరిమల, డిసెంబర్ 20 : శబరిమల అయ్యప్ప మండల పూజకు సన్నాహాలు పూర్తైనట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఏడీఎం అరుణ్ నాయర్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో అయ్యప్ప దర్శనం కోసం వచ్చే భక్తులకు ఏర్పాట్లపై సమీక్షించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జీఎస్‌వో ఉమేశ్ గోయల్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ జీ విజయన్, శబరిమల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బీ మురారి బాబు సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల పూజ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. నవంబరు 16న ప్రారంభమైన మండల పూజ సీజన్, డిసెంబరు 26న సన్నిధానంలో జరిగే ప్రత్యేక పూజతో ముగియనుంది. ఈ క్రమంలో తొలుత అయ్యప్ప స్వామిని 'తంకా అంకి'తో అలంకరించిన తర్వాత, పవిత్రమైన బంగారు వస్త్రాన్ని ఉత్సవ ఊరేగింపుతో ఆలయానికి తీసుకొస్తారు. తర్వాత మండల పూజ నిర్వహిస్తారు. తంకా అంగీ దీపారాధన, మండల పూజ సందర్భంగా డిసెంబర్ 22 నుంచి అయ్యప్ప దర్శనానికి భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విద్యాసంస్థలకు సెలవులు కావడం వల్ల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. భక్తులు ప్రశాంతంగా అయ్యప్పను దర్శించుకునేలా ఏర్పాట్లు చేశాలని ఏడీఎం అధికారులను ఆదేశించారు."రానున్న రోజుల్లో శాఖల మధ్య సమన్వయం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది. మండల పూజలు, తంకా అంగీ ఊరేగింపు సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వివిధ శాఖల ప్రతినిధులు బాగా పనిచేయాలి. చాలా అప్రమత్తంగా ఉండాలి. మండల పూజ, మకరవిళక్కు సమయంలో రద్దీని తగ్గించడానికి నిష్క్రమణ మార్గాలు అన్ని సమయాల్లో తెరిచి ఉంచాలి. అదనపు భద్రత కోసం సన్నిధానం వద్ద ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని మోహరించాలి. సన్నిధానం వద్ద మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నిషేధించాలి. ఈ నిబంధన అమల్లో ఉన్నా చాలా మంది ఉల్లంఘిస్తున్నారు. అందుకే పలు భాషల్లో ఎలక్ట్రానిక్ డిస్?ప్లేలు పెట్టాలి. రద్దీని దృష్టిలో ఉంచుకుని హోటళ్లలో గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయకుండా నిరోధించాలి. అగ్నిమాపక దళం అన్ని సంస్థలకు హెచ్చరికలు జారీ చేస్తుంది" అని సన్నిధానం స్పెషల్ పోలీస్ అధికారి బీ కృష్ణకుమార్ తెలిపారు. ఉద్యోగులు, కార్మికులు పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకుండా ఉండేలా కఠినమైన తనిఖీలు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బుధవారం సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు వాడిన 22 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. చికెన్ పాక్స్ నివారణ మందుల పంపిణీ జరుగుతోందని హోమియోపతి శాఖ అధికారులు వెల్లడించారు. మరోవైపు, 12వ మలుపు వద్ద లైటింగ్ సమస్యను పరిష్కరించినట్లు కేఎస్ఈబీ అసిస్టెంట్ ఇంజనీర్ పేర్కొన్నారు. వృద్ధులు, చిన్నారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. మరోవైపు, మండల, మకరవిళక్కు తీర్థయాత్ర సీజన్ లో హాల్టింగ్ పాయింట్లు వద్ద అన్నదానం కోసం శబరిమల యాత్రికుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని ట్రావెన్ కోర్ దేవస్వం బోర్డు (టీడీబీ)ని కేరళ హైకోర్టు ఆదేశించింది. తీర్థయాత్రల సీజన్?లో టీడీబీ పరిధిలోని ఆలయాల్లో అన్నదానం పొందే యాత్రికుల నుంచి విరాళం వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ ఒక భక్తుడు చేసిన ఫిర్యాదు మేరకు హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. తీర్థయాత్ర సమయంలో బోర్డు నిర్వహణలోని ఇతర దేవాలయాల వద్ద మరుగుదొడ్లు, అన్నదానం వంటి సరైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని టీడీబీని ఆదేశించింది.

4లక్షలకుపైగా బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్ ఉద్యోగాలు భర్తీ

- ఉద్యోగాల భర్తీ కి అంతర్గత కమిటీని ఏర్పాటు చేస్తున్నాం
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 : షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగ (ఎస్టీ), ఇతర వెనకబడిన ఓబీసీ అభ్యర్థులకు 2016 నుంచి దాదాపు 4 లక్షలకుపైగా బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్ ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గురువారం (డిసెంబర్ 19) తెలిపారు. ఈ మేరకు ఆయా మంత్రిత్వ శాఖలు, విభాగాలు అందించిన డేటా ప్రకారం వెల్లడించినట్లు ఆయన తెలిపారు. రిజర్వ్‌డ్ కేటగిరీలో బ్యాక్‌లాగ్ ఖాళీలతో సహా ఉద్యోగ ఖాళీలు ఏర్పడటం, వాటిని వెనువెంటనే భర్తీ చేయడం.. ఇది నిరంతర ప్రక్రియని మంత్రి జితేంద్ర రాజ్యసభకు లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. బ్యాక్‌లాగ్ రిజర్వ్‌డ్ ఖాళీలు ఏర్పడటానికి గల మూలకారణాన్ని అధ్యయనం చేయడానికి, ఖాళీలకు కారణమయ్యే కారకాలను తొలగించడానికి, వాటిని భర్తీ చేయడానికి ఓ అంతర్గత కమిటీని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలకు ఆదేశాలు ఇప్పటికే జారీ చేసినట్లు మంత్రి సింగ్ అన్నారు. అలాగే ప్రత్యేక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లను కూడా ఎప్పటికప్పుడు నిర్వహించేలా అదేశాలు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్‌కు సంబంధించిన ఉత్తర్వులు, సూచనలను సక్రమంగా పాటించేలా చూసేందుకు కేంద్ర ప్రభుత్వంలోని ప్రతి మంత్రిత్వ శాఖ, ప్రతి విభాగంలో డిప్యూటీ సెక్రటరీ, అంతకు పైస్థాయి అధికారిని లైజన్ ఆఫీసర్‌గా నియమించాలని మంత్రి అన్నారు. ప్రతి మంత్రిత్వ శాఖ విధుల నిర్వహణలో ఉద్యోగులకు సహాయం చేయడానికి లైజన్ ఆఫీసర్ ప్రత్యక్ష నియంత్రణలో ప్రత్యేక రిజర్వేషన్ సెల్‌ను సైతం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వంలోని ఖాళీల వివరాలను సంబంధిత మంత్రిత్వ శాఖల పరిధిలోని సంబంధిత ప్రభుత్వ సంస్థలు మాత్రమే నిర్వహిస్తాయని, వీటిల్లో ఖాళీగా ఉన్న పోస్టులను సకాలంలో భర్తీ చేసేలా ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వివరించారు. ఈ మేరకు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానం అందించారు.

రాజస్తాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

గ్యాస్ ట్యాంకర్‌ను ట్రక్కు ఢీకొనడంతో పేలుడు

11 మంది సజీవ దహనం..

అగ్నికి ఆహుతి అయిన 40 వాహనాలు

జైపూర్, డిసెంబర్ 20 : రాజస్తాన్ లోని జైపూర్ నుంచి అజ్మీర్ వెళ్లే హైవేపై శుక్రవారం ఉదయం ఘోర ప్రమదం జరిగింది. ఉదయం 6 గంటల సమయం కావడంతో రద్దీ తక్కువగా ఉంది. వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ, ఒక్కసారిగా కిలోమీటరు మేర మంటలు చెలరేగా యి. అక్కడ ఏమి జరిగిందో అర్థం అయ్యే సరికే మంటలు చాలా వాహనాలకు వ్యాపించాయి. అంతేకాదు ఆ మంటలు రోడ్డు పక్కన ఉన్న ఫ్యాక్టరీని చుట్టుముట్టాయి. కొద్దిసేపటికే చుట్టుపక్కల ప్రాంతాల్లో హాహాకార కేకలు మిన్నంటాయి. ఏం జరిగిందో జనాలకు అర్థమయ్యే సరికే ఆ ప్రాంతమంతా అగ్నిగుండంగా మారింది. కార్లలో కూర్చున్న వారు క్షణాల్లోనే దగ్ధం అయ్యారు. క్రమంగా హైవేపై వెళ్లే వా

ఫార్ములా ఈ రేస్ కేసులో బిగ్ ట్విస్ట్..

ఈడీ సంచలన లేఖతో కేటీఆర్ షాక్!

హైదరాబాద్,డిసెంబర్20 : ఫార్ములా ఈ రేస్ కేసులో మరో బిగ్ ట్విస్ట్ చోటుచేసు కుంది. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ కు ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే ఏసీబీ కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టగా, ఈడి కూడా రంగంలోకి దిగి నట్టు తాజా పరి ణామాలతో తెలుస్తుంది. ఈ మేరకు తాజాగా తెలంగాణ ఏసీబీ డీజీ విజయ్ కుమార్ కు హైదరాబాద్ ఈడి జాయింట్ డైరెక్టర్ రోహిత్ ఆనంద్ లేఖ రాశారు. ఏసీబీ డీజీకి ఈడీ లేఖలో కీలక విషయాలు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైనే నమోదైన కేసు వివరాలను తమకు అంద జేయాలని ఆ లేఖలో హైదరాబాద్ ఏడి జాయింట్ డైరెక్టర్ పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ కాపీ తో పాటుగా హెచ్ఎండిఏ సంస్థ అకౌంట్ నుంచి ఎంత మొత్తం నిధులను బదిలీ చేశారు అని పూర్తి వివరాలు కూడా కావాలని ఆయన పేర్కొన్నారు.ఆ వివరాల న్నీ కావాలన్న ఈడీ ముఖ్యంగా ఈ నగదు బదిలీకి సంబంధించి ఏ ఏ తేదీలలో ట్రాన్సా క్షన్స్ జరిగాయో వివరాలతో సహా పంపా లని ఆయన లేఖలో ప్రస్తావిం చారు. ఇక ఇదే సమయంలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెట రీ దాన కిషోర్ ఫిర్యాదు కాపీని కూడా తమకు పంపాలని ఈడీ జాయింట్ డైరెక్టర్ రోహిత్ ఆనంద్ ఏసీబీ డిజి కి రాసిన లేఖ లో పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్ ఏ వన్ ఇదిలా ఉంటే ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన ఏసీబీ అధికారులు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయడంతో ఆయన అరెస్టు అవుతారని తెలంగాణలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఇందులో కేటీఆర్ ఏ వన్ కాగా, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఏ 2 గా ఉన్నారు. కేటీఆర్ అరెస్ట్ కు రంగం సిద్ధం హెచ్ ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బి ఎల్ ఎన్ రెడ్డి ఏ 3గా ఉన్నట్టు తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. మొత్తంగా ఫార్ములా ఈ కార్ రేసు కేసు విషయంలో కేటీఆర్ కు ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణాన అయినా ఆయనను అరెస్ట్ చెయ్యొచ్చని తెలుస్తుంది. ఇదిలా ఉంటే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ కేసులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసి హైకోర్టును ఆశ్రయించారు. " హైకోర్టులో కేటీఆర్ పిటీషన్ పై విచారణ అయితే కేటీఆర్ తరపు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా జస్టిస్ దీనిని తిరస్కరించారు. దీంతో సీజే బెంచ్ ముందు పిటిషన్ దాఖలు చేయగా లంచ్ మోషన్ పైన నిర్ణయం తీసుకోవాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ పిటిషన్ పైన మధ్యాహ్నం హైకోర్టులో విచారణ జరగనున్నట్లు సమాచారం.

కేటీఆర్ కేసుపై హైకోర్టులో కీలక పరిణామం

హైదరాబాద్,డిసెంబర్20 : కేటీఆర్‌కు ఉచ్చు బిగుస్తోంది. ఏసీబీ కేసు పై కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. అరెస్ట్ చేయకుండా ఆదేశాలు కోరు తు న్నారు. కేటీఆర్ పిటీషన్ పైన హైకోర్టులో కీలక పరిణామాలు చోటు చేసుకు న్నాయి. ఇటు ఈడీ సైతం కేటీఆర్ కేసులో ఎంట్రీ ఇచ్చినట్లు తెలుస్తోంది. నగదు బదిలీ .. లావా దేవీల పైన వివరాలు కోరినట్లు సమాచారం. అటు ఏసీబీ ఈ కేసులో విచారణ మొదలు పెట్టింది. దీంతో, ఈ రోజు కోర్టులో జరిగే పరిణామాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది. కోర్టులో పిటీషన్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా–ఈ రేస్ వ్యవహా రంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. ఈ మేరకు కేటీఆర్ తరపు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, తిరస్కరించారు. దీంతో, సీజే బెంచ్ ముందు పిటిషన్‌ను దాఖలు చేశారు. లంచ్ మోషన్‌పై నిర్ణయం తీసుకోవాలని రిజిస్ట్రీకి హైకోర్టు ఆదేశిం చింది. దీంతో ఈ పిటిషన్‌పై మధ్యాహ్నం హైకోర్టులో విచారణ ఉండే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈడీ ఆరా ఇదే కేసులో ఈడీ సైతం జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఫార్ములా ఈ రేసు కోసం జరిగిన నగదు లావా దేవీల పైన ఆరా తీసినట్లు సమాచారం. నిబంధనలకు వ్యతిరేకంగా నగదు బదిలీ చేసారనే ఆరోపణల పైన వివరణ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి నగదు బదిలీ చేసారని చెబుతున్నారు. అయితే, నిబంధనలు పాటించకుండా నగదు ఎలా బదిలీ అయిందనే కోణం లో ఈడీ విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటు రాజకీయంగానూ ఈ కేసు సున్నితంగా మారింది. కేటీఆర్ అరెస్ట్ తప్పదనే అభిప్రాయం రాజకీయంగా వినిపిస్తోంది. ఏం జరిగినా శాంతి యుతంగానే వ్యవహరించాలని ఇప్పటికే కేటీఆర్ సూచించారు. అవినీతి జరగలేదు ఇటు కేటీఆర్ మరోసారి తన కేసు గురించి స్పందించారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అర పైసా కూడా అవినీతి లేదన్నారు. అయినా కేసు పెట్టి ముందుకే వెళితే లీగల్‌గా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజ్‌కు టీవోటీ విధానంలో టెండర్లు పిలిచామని.. దానికి అత్యుత్తమ బిడ్లు వచ్చాయన్నారు. దాని నుంచి వచ్చిన రూ.7400 కోట్లను రైతు రుణమాఫీకి వాడామన్నారు. రైతులకు మేలు చేయాలనే ఆలోచనతో టెండర్లు పిలిచింది వాస్తవమన్నారు. కుంభకోణం అయితే టెండర్ ఎందుకు రద్దు చేయడం లేదని నిలదీసారు. తాజా పరిణామాల నేపథ్యంలో రేపు (శనివారం) కూడా అసెంబ్లీ నిర్వహించాలని నిర్ణయించారు. ఇక, కోర్టులో చోటు చేసుకునే పరిణామాలతో కేటీఆర్ అరెస్ట్ పైన స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

అసెంబ్లీలో కేటీఆర్ కేసు ప్రకంపనలు

దూసుకెళ్లిన హరీష్..!!

హైదరాబాద్,డిసెంబర్20 : తెలంగాణ అసెంబ్లీలో ఉద్రిక్త పరి స్థితులు ఏర్పడ్డాయి. కేటీఆర్ పైన నమోదైన కేసు పైన చర్చకు అవకా శం ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు డి మాండ్ చేస్తున్నారు. స్పీకర్ అవకా శం ఇవ్వకపోవటం తో పోడియం వద్దకు దూసుకెళ్లారు. వారిని అడ్డు కునేం దుకు మార్షల్స్ ప్రయత్నించే సమయంలోవాగ్వాదం..తోపులాట చోటు చేసుకుంది. ప్లకార్డు లతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోడియం వద్దకు చొచ్చుకొచ్చారు. హరీష్ పోడియం ఎక్కేం దుకు ప్రయత్నించగా.. మార్షల్స్ అడ్డుకు న్నారు. కేటీఆర్ కేసుపై తెలంగాణ అసెంబ్లీలో గందరగోళ పరిస్థితులు నెలకున్నాయి. బీఆర్ఎస్ సభ్యుల గొడవతో సభ హోరె త్తింది. కేటీ ఆర్ అరెస్ట్ పైన చర్చించాలని.. సభ జరుగుతున్న సమయంలో సభ్యుడి పైన కేసు నమోదు అవ్వటంతో.. సభలోనే సభ్యుడు మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఉదయం నుంచి ఇదే గొడవ కొనసాగుతోంది. కాగా, బీఆర్ఎస్ సభ్య ల డిమా ండ్‌ను స్పీకర్ తోసి పుచ్చారు. ఆ సమయంలో అటు కాంగ్రెస్ .. ఇటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవటంతో స్పీకర్ సభను వాయిదా వేసారు. దూసుకొచ్చిన హరీష్ ఆ తరువాత తిరిగి సమావేశమైన సభలో అదే పరిస్థితి కొన సాగింది. హరీష్ రావు స్పీకర్ పోడియం వద్దకు ప్లకార్డులతో దూసుకొచ్చారు. సభలోకి ప్రవేశించిన మార్షల్స్ వారిని అడ్డుకున్నారు. బీఆర్ఎస్ సభ్యులు మార్షల్స్ ను తోసేసి పోడియం మీదకు వెళ్లే ప్రయత్నం చేసారు. సభలో బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరించిన తీరు విజువల్స్ బయటకు వచ్చాయి. అంతకు ముందు స్పీకర్ పోడియం పైన బీఆర్ఎస్ సభ్యులు కాగితాలు చింపి విసిరేసారు. కాంగ్రెస్ సభ్యులు సైతం ప్రతిఘటించారు. దీంతో, రెండు వైపుల నుంచి వాగ్వాదంతో పాటుగా సవాళ్లు చోటు చేసుకు న్నాయి. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన పైన ఇతర పక్షాల నేతలు అభ్యంతరం వ్యక్తం చేసారు.

శాసన సభ నుంచి బీఆర్ఎస్ సభ్యుల వాకౌట్

హైదరాబాద్,డిసెంబర్20 : శాసన సభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. ఫార్ములా ఈ రేసుపై చర్చ జరపాలని బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలో పట్టుబట్టారు. కానీ ప్రభుత్వం దానికి అనుమతించక పోవడంతో వారు సభ నుంచి బయట కు వెళ్లిపోయారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంశం మీద అసెంబ్లీలో చర్చ జరపాలని బీఆర్ఎస్ సభ్యులు ఇవాళ పట్టుబట్టారు. ప్రపంచ స్థాయిలో తెలం గాణ రాష్ట్ర ప్రతిష్టను పెంచే లక్ష్యంతో హైదరాబాద్ నగరానికి ఫార్ములా ఈ కారు రేసింగ్‌ను కేటీఆర్ తీసుకొస్తే.. ఆయనపై అక్రమ కేసులు పెట్టడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ అంశంపై చర్చకు పెడితేనే నిజా నిజాలు ప్రజలకు తెలుస్తాయని పేర్కొ న్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఫార్ములా ఈ కారు రేసింగ్‌పై చర్చకు అనుమతిం చకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ క్రమంలోనే సభ నుంచి వాకౌట్ చేశారు. రేవంత్ రెడ్డి మీద నియంత్రణ లేదా.. రాహుల్ గాంధీని ప్రశ్నించిన బీఆర్ఎస్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్‌పై తెలంగాణ ఏసీబీ నమోదు చేసిన కేసు విషయంలో ఈడీకీ ఎందుకు అంత అత్యుత్సాహమని బీఆర్ఎస్ ప్రశ్నించింది. మూడు నెలల క్రితం పొంగులేటి ఇంటి మీద దాడులు చేసిన ఈడీ ఇంతవరకు ఆ వివరాలు ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించింది.

రోజుల తర్వాత.. జైలు నుంచి విడుదలైన లగచర్ల రైతులు

సంగారెడ్డి: వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి చేశారన్న అభియోగాలపై అరెస్టయిన రైతులు విడుదల య్యారు. 37 రోజులుగా సంగారెడ్డి జిల్లా కంది జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న 17 మంది రైతులు శు క్రవారం ఉదయం బెయిల్‌పై విడుదలయ్యారు. నవంబర్ 11న ఫార్మా విలేజ్ పేరుతో జిల్లా కలెక్టర్, ఇతర అధికా రు లు భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ కోసం లగచర్ల వెళ్లారు. కార్యక్రమాన్ని రైతులు అడ్డుకున్నారు. రైతు లు తమపై దాడి చేశారంటూ కొందరు అధికారులు పో లీసులకు ఫిర్యాదు చేశారు. అదేరోజు అర్ధరాత్రి పోలీసులు ఐదు గ్రామాల్లో దొరికిన వారిని దొరికినట్టుగా అరెస్టు చేశారు. అయితే ఇదే కేసులో అరెస్టయిన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితోపాటు 24 మంది రైతులకు నాంపల్లి స్పెషల్ కోర్టు ఈ నెల 18న బెయిల్ మంజూరు చేసింది. గురువారం జైలు అధికారులకు ఆలస్యంగా బెయిలు పత్రాలు అందాయి. దీంతో రైతులు విడుదల కాలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం జైలు నుంచి బయటకు వచ్చారు. జైలు బయట రైతులకు బీఆర్ఎస్ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అయితే కేసులో ప్రధాన నిందితుడు సురేశ్ సహా మరో ఏడుగురికి బెయిల్.

కేటీఆర్‌పై పెట్టింది ఒక చిల్లర కేసు

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్20 : ప్రజలకు ఇచ్చిన హామీ లను మరిపించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం కేటీఆర్‌పై తప్పుడు కేసు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్‌రెడ్డి ఆరోపించారు. తమ నాయకులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ఎన్నో ఎంక్వయిరీలు చేయించారని, అయినా కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్ట లేదని విమ ర్శించారు. కేటీఆర్‌పై ఒక చిల్లర కేసు పెట్టా రని, తప్పు చేసినట్లయితే శాసనసభలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. ఫార్ములా వన్ రేసుపై సమాధానం చెప్పడానికి కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని జగదీష్ రెడ్డి చెప్పారు. చర్చ పెట్టకుండా ఎందుకు పారిపోతున్నారని, దమ్ము లేదా..? అని ఆయన ప్రశ్నించారు. రైతు రుణ మాఫీ, మహిళా సమస్యలపై అసెం బ్లీలో చర్చనే లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అప్పు నాలుగు లక్షల కోట్లేనని ఆర్బీఐ స్పష్టం చేసిందని అన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో ఫార్ములా వన్‌పై చర్చ కచ్చితంగా జరగాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వాస్తవాలు ప్రజలకు తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో 1.2 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని, దీన్నిబట్టి వాళ్ళు ఐదేళ్లలో ఏడు లక్షల కోట్ల అప్పు చేస్తారని అన్నారు. అసత్యా లతో బీఆర్ఎస్ పార్టీని బయపెట్టలేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, వెధవ వేషాలు వేసినా ప్రజాక్షేత్రంలో, శాసనసభలో నిలదీస్తామని జగదీష్ రెడ్డి అన్నారు. ఫార్ములా వన్‌పై తప్పక అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని, బడే భాయ్, చోటే భాయ్ ఒకే లైన్‌లో ఉన్నారని ఆరోపించారు.

ఇన్వెస్టర్లు లబోదిబో.. నిఫ్టీ 250Pts డౌన్

స్టాక్ మార్కెట్లు విలవిల్లాడు తున్నాయి. వరుస నష్టాల తో ఇన్వెస్టర్లు అల్లాడుతు న్నా రు. ఉదయం ఫ్లాట్‌గా మొ దలైన నిఫ్టీ 100Pts ఎగిసి 24065 వద్ద గరిష్ఠాన్ని తాకింది. వెంటనే 60Ptsమేర నష్టాల్లోకి జారుకుంది. ఆపై పుంజుకొని రేంజు బౌండ్లో కొనసాగింది. మళ్లీ నేలవైపు పరు గులుపెట్టింది. ప్రస్తుతం 250Pts నష్టంతో 23710 వద్ద ట్రేడవుతోంది. 1000Pts మేర పడ్డ సెన్సెక్స్ 850 %Pts% నష్టంతో 78,367 వద్ద కొనసాగుతోంది.

రేవంత్ రెడ్డి మీద నియంత్రణ లేదా..

రాహుల్ గాంధీని ప్రశ్నించిన బీఆర్ఎస్

హైదరాబాద్,డిసెంబర్20 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తెలంగాణ ఏసీబీ నమోదు చేసిన కేసు విషయంలో ఈడీకీ ఎందుకు అంత అత్యుత్సాహమని బీఆర్ఎస్ ప్రశ్నించింది. మూడు నెలల క్రితం పొంగులేటి ఇంటి మీద దాడులు చేసిన ఈడీ ఇంతవరకు ఆ వివరాలు ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించింది. కాంగ్రెస్, బీజేపీలో తెలంగాణ మిత్రు లుగా ఉంటూ.. ఢిల్లీలో శత్రువులుగా నాటకం ఆడుతున్నాయని విమర్శించింది. తెలంగాణలో అదానీ పల్లకి మోసే రేవంత్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు నోరు తెరవడని బీఆర్ఎస్ నిలదీసింది. జాతీయ స్థాయిలో అదానీ మీద పోరాడుతున్న రాహుల్ గాంధీ.. ఏడాదిలో తెలంగాణలోని రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాల గురించి ఎందుకు ప్రశ్నించదని అడిగింది. ఎందుకు రద్దు చేయదని ప్రశ్నించింది. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి మీద నియంత్రణ లేదా అని నిలదీసింది. ఇది కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మాత్రమే చేసుకున్న అంతర్గత ఒప్పందమా అని ప్రశ్నించింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ మీద శాసన సభలో కాంగ్రెస్ ఎందుకు చర్చకు అవకాశం ఇవ్వదని నిలదీసింది. దీనిపై తెలంగాణ ప్రశ్నిస్తున్నదని చెప్పింది

ఫార్ములా-ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదు : కేటీఆర్

హైదరాబాద్: ఫార్ములా–ఈ రేస్ కేసులో అణాపైసా అవినీతి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటలతో ఈ కేసులో అవినీతి లేదని తేలిందన్నారు. ప్రొసీజర్ కరెక్ట్‌గా లేదని మాత్రమే అన్నారని చెప్పారు. ప్రభుత్వం కేసుపై ముందుకు వెళ్తే న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. హెచ్ఎండీఏ ఒక కార్పొరేషన్ అని, హైదరాబాద్ నగర ప్రగతికి పనికి వచ్చే ఏ కార్యక్రమానికైన డబ్బులు ఖర్చు చేయవచ్చని తెలిపారు. హెచ్ఎండీఏ చేసే ప్రతి పనికి ప్రభుత్వ అనుమతి అవసరం లేదని చట్టంలోనే ఉందన్నారు. దానికి ఆ మేరకు స్వతంత్రత ఉందని చెప్పారు. అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ చేశారు. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో కొం దరు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. సీఎంను ఎవరో తప్పుదోవ పట్టిస్తున్నారా లేదా ముఖ్యమంత్రే అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నారో అర్థం కావడంలేదని చెప్పారు. తనపై కేసు నిలవడదని స్పష్టం చేశారు. లీగల్‌గా ముందుకు వెళ్తామని, లంచ్ మోషన్ పిటిషన్‌పై కోర్టు తేలుస్తుందన్నారు.

అసెంబ్లీలో ఫార్ములా రేస్‌పై చర్చకు బీఆర్ఎస్ పట్టు..

సభను వాయిదా వేసిన స్పీకర్

హైదరాబాద్: కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా–ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా–ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా–ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము తప్పు చేశామంటున్నారని, సభలో చర్చించి అదేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము చేసింది ఎందుకు తప్పుకాదో ఈ సభ ద్వారా మేం కూడా ప్రజలకు చెబుతాం. మీరు పెట్టింది అక్రమ కేసు కాకుంటే ఈ సభలో చర్చించాలన్నారు. తాము తప్పు చేయలేదని.. రాష్ట్రం కోసం చేశామని కేటీఆర్ చెప్పారన్నారు. అక్రమ కేసు పెట్టినప్పుడు కేటీఆర్‌కు చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు, లగచర్ల రైతుల తరఫున పోరాటం చేస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. ఈ క్రమంలో సభ సజావుగా నడిచేందుకు సహకరించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. అయితే ఫార్ములా–ఈ రేస్ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. అది ఒక సభ్యుడికి సంబంధించ అంశమని, ముందు బిల్లులపై చర్చిద్దామని స్పీకర్ అన్నారు. అందుకు ఒప్పుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫార్ములా–ఈ కార్ రేస్‌పై చర్చకు పట్టుపట్టారు. భూ భారతి బిల్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చను ప్రారంభించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో సభను స్పీకర్ వాయిదా వేశారు.